## పెన్ పవర్ కథ నాపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు...

### పంచాయతీ కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపిన జై భీమ్ యూత్






**శంఖవరం పెన్ పవర్ జూన్ 08 :-** సుమారు 3 వేలు పైన ఓటర్లతో సుమారు 5 వేలు పైనే జనాభా కలిగిన మేజర్ పంచాయతీలో ఉన్న ఆ కాలనీ అభివృద్ధికి నోచుకోలేదు.

గత ఐదు సంవత్సరాలు అదే కాలనీ నుండి గ్రామ పౌరురాలుగా ఏకగ్రీవంగా దళిత మహిళ ఎన్నికైన ఆ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరం లోనే ఉండి పోయింది.

కాకినాడ జిల్లా మండల కేంద్రమైన శంఖవరం అంబేద్కర్ కాలనీలో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా ప్రధాన రహదారిలో డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపైన ప్రవహించింది. పెన్ పవర్ కథానిపై వచ్చిన వార్తపై శంకవరం సచివాలయం 1 కార్యదర్శి అప్పలరాజు వెంటనే స్పందించి రోడ్డుపై నిలవంచిన నీరు ను కాలువలను దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ కాలనీకి గత వందలాది సంవత్సరాల నుండి ప్రధాన సమస్యగా మారింది. డ్రైన్ యవస్తు లేక వర్షపు నీరు రోడ్డు రోడ్డు మీదే ప్రవశించడంతో అనారోగ్యం క్షీణించి అనారోగ్య పాలవుతున్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రికి తరలించడానికి 108 వాహనం కూడా కాలనీలోకి ప్రవేశించే సౌకర్యం లేకపోవడం అనేది ఇబ్బందిలకు దారి తీస్తున్నాయి..

ప్రధాన సమస్యగా మారిన ప్రధాన రహదారిపై డ్రైనేజీ నిర్మాణం పై పలుమార్లు అధికారులను రాజకీయ నాయకులను సంప్రదించ గా సమస్య పరిశీలించి నిర్మాణం చేపట్టే దాఖలాలు లేవు. అన్ని కనీసం మేజర్ పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శి సమస్యను గుర్తించి నప్పటికీ సమస్యను తాత్కాలింగ పరిష్కరించారు. అంబేద్కర్ కాలనీలో గల పెన్ పవర్ పేపర్ క్లిప్పింగ్ లో వచ్చిన వార్త అనగా అంబేద్కర్ నగర్ స్కూల్ దగ్గర్లో బోట్ల తాతారావు ఇంటి పునాది దగ్గరలో వర్షపు నీరుకు నీళ్లు నిల్వ ఉండిపోయిన ప్రదేశంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులచే సిసి డ్రైన్లు క్లీనింగ్ చేయించడమైనది.

ఈ విషయంపై స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి కి అభినందనలు తెలియజేశారు .


PEN POWER 24 NEWS
పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
తెలంగాణ ఆంధ్రప్రదేశ్

మేజర్ పంచాయితీలో డ్రైనేజీ నిర్మాణానికి నోచుకోని కాలనీ...

epaper.penpower.in | 2026-06-08 | Page: 4
For more details, visit epaper.penpower.in

# పెన్ పవర్

## కాకినాడ
## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అధికారులకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్ జూన్ 8:** గ్రామీణ ప్రాంతాల్లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ,స్వర్ణ గ్రామ వార్డు, ఆయుష్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు అన్ని మండలాల ఎంపీడీవోలు,ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం డేటా అప్‌డేషన్, అక్షరాంధ్ర వాలంటీర్ల నమోదు, చిన్నారుల ఆధార్ నమోదు, వాట్సాప్ గవర్నెన్స్ శిక్షణ, సేవల వినియోగం, నిరుద్యోగులకు కౌశలం పరీక్షలు, పీ-4 కార్యక్రమం, ఆర్డబ్ల్యూఎస్ పనులు, ఉపాధి హామీ పని దినాలు, లేబర్ బడ్జెట్, జలధార-జలహారతి, యోగాంధ్ర ట్రైనర్లు, సిటిజన్స్ రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన సమాచార నవీకరణను వేగంగా పూర్తి చేయాలని, అక్షరాంధ్ర కార్యక్రమానికి వాలంటీర్ల నమోదును త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ఐదేళ్లలోపు చిన్నారుల ఆధార్ నమోదు వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే వాట్సాప్ గవర్నెన్స్‌పై సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కౌశలం పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ద్వారా చేపడుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు విలేజ్ వాటర్ సెక్యూరిటీ ప్లాన్ రూపకల్పనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, సోక్ పిట్స్, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద పని దినాల కల్పన, లేబర్ బడ్జెట్ లక్ష్యాలను అన్ని మండలాలు తప్పనిసరిగా చేరుకోవాలని స్పష్టం చేశారు. జలధార-జలహారతి కార్యక్రమం కింద మంజూరైన పనులన్నింటికీ యుద్ధ ప్రాతిపదికన గ్రౌండింగ్ పూర్తి చేసి, పనుల పురోగతిని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో యోగ శిక్షకుల నియామకం, శిక్షణ కార్యక్రమాలు, పౌరుల నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.డి. మతిన్, డ్వామా పీడీ ఎస్. మధుసూదన్,జిల్లా స్వర్ణ గ్రామ వార్డు అధికారి జె. వేణుగోపాల్, ఆయుష్ అధికారి ఎం.ఎస్. అలీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో 445, రెవెన్యూ క్లినిక్‌లో 57 అర్జీలు

### సత్వర, నాణ్యమైన పరిష్కారాలపై అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 8:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ. త్రినాథ్, స్వర్ణ గ్రామ వార్డు అధికారి జె. వేణుగోపాల్,డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు బియ్యం కార్డుల మంజూరు, కార్డుల్లో పేర్ల మార్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణల తొలగింపు, డ్రైన్లు, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై మొత్తం 445 అర్జీలు సమర్పించారు. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ సత్వర, సమగ్ర విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మండల, రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యేక ఆడిట్లు నిర్వహిస్తున్నందున పరిష్కార నివేదికలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.అనంతరం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ టి. తిప్పే నాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, పి. కృష్ణమూర్తి, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.రీ-సర్వే, భూముల వివరాల ఆన్‌లైన్ నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22-ఏ జాబితాలోని భూములు, సర్వే నెంబర్లు తదితర రెవెన్యూ అంశాలపై మొత్తం 57 అర్జీలు అందినట్లు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని సకాలంలో పూర్తిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల తహశీల్దార్లు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.





01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఐదు కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక చేయూత

### మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్ జూన్ 8:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన మానవత్వాన్ని, సేవాభావాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్న ఐదు కుటుంబాలకు,ఒక విద్యార్థినికి కలిపి మొత్తం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు.బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన సమయంలో చేయూత నివ్వడం తన బాధ్యతగా భావిస్తూ మంత్రి సుభాష్ అందిస్తున్న సహాయం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ఇటీవల రామచంద్రపురం రూరల్ మండలం వేగాయమ్మపేటకు చెందిన గుబ్బల సూరిబాబు పొలంలో జరిగిన గడ్డివాము అగ్నిప్రమాదంలో మృతి చెందగా,ఆయన కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్ భార్య గుబ్బల మల్లేశ్వరికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు.అలాగే కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పెంకే నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, ఆయన కుమారుడు పెంకే సూర్య చంద్రశేఖర్‌కు రూ.30 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.పేద పురోహితులు సరస్వతి శ్రీ స్వామి విజయానంద స్వామికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి వారి అవసరాలకు అండగా నిలిచారు. ద్రాక్షారామం బియ్యంపేటకు చెందిన కోడూరి శ్రవణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ఆయన కోలుకునే వరకు నెలకు రూ.10 వేల చొప్పున సహాయం అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు మూడో నెలకు సంబంధించిన రూ.10 వేల మొత్తాన్ని ఆయన తల్లి జ్యోతికి అందజేశారు. అదేవిధంగా అమలాపురానికి చెందిన నిరుపేద విద్యార్థిని కేశనకుర్తి హర్షిత ఉన్నత విద్యాభ్యాసంకొనసాగించేందుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించి విద్యకు ప్రోత్సాహం ఇచ్చారు.వివిధ కారణాలతో ఇబ్బందులుఎదుర్కొంటున్న కుటుంబాలు,విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా మంత్రి వాసంశెట్టి సుభాష్ సమాజం పట్ల తనకున్న బాధ్యతను మరోసారి చాటుకున్నారు.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ, అవసరమైన వారికి సహాయం అందిస్తున్న మంత్రి సేవలను ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందిస్తున్నారు. సామాజిక బాధ్యతతో ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడుతున్నారు.





# అంగన్వాడి కార్యకర్తలకు నవచేతన యాప్ పై శిక్షణ కార్యక్రమం





**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 8:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తపేట స్థానిక గర్ల్స్ హైస్కూల్ నందు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎదుగుదలలోపం గల పిల్లలకు (0-6)సున్న నుండి ఆరు సంవత్సరాల పిల్లలను గుర్తించి ఈ.సీ.డి స్క్రీనింగ్ శిక్షణ పై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సి.డి.పి.ఓ ఏ.గజలక్ష్మి అధ్యక్షత వహించినారు. డిప్యూటీ ఎం.పీ.డీవో సుధాకర్ బాబు,ఎం.ఈ.ఓ ఎం. హరి ప్రసాద్, లీలావతి,వానపల్లి పీ.హెచ్. వైద్యాధికారి ఏ శివ స్కూల్, హెచ్.ఎం. జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూపర్వైజర్లు కె. పద్మావతి,జి. ఎన్ సత్య వేణి, వై.హిమశ్రీ,ఎస్.కె ఫాతిమా బి బి కార్యకర్తలకు శిక్షణను అందించారు. ఇందులో భాగంగా పిల్లలలో మైలురాళ్లను గుర్తించడం, వాటి ప్రకారంగా పిల్లలు ఎదుగుదలను గుర్తించడం ద్వారా గృహ సందర్శన సమయంలో నవచేతన యాప్ నందు తల్లి సమక్షంలో అనుమతితో యాప్ నందు నమోదు చేయటం పిల్లలకు కావలసిన ప్రేరణ అందించడం కార్యకర్తల ప్రాధాన్యతను కుటుంబ సభ్యుల మద్దతు అందిస్తూ పిల్లలు మైళ్ళు రాళ్లు చేరడంలో కృషిచేయాలని సూచించారు.


## ఏలేశ్వరం లో... చంద్రబాబు ప్రజలకువెన్నుపోటు కు రెండేళ్లు పై వైసీపీ సమావేశం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 8:** చంద్రబాబు ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెండేళ్లు అయ్యిందంటూ ఏలేశ్వరంలో ఎన్ కన్వెన్షన్ హాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎదురైన ఎరువుల కొరత, మహిళలపై అఘాయిత్యాలు, వైసీపీ నాయకులపై దాడులు, వైద్యం, లా అండ్ ఆర్డర్, విద్యా రంగాల వైఫల్యాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ రెండేళ్ల చంద్రబాబు పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రెండేళ్లలో ఒక్క నూతన పింఛన్ కూడా ఇవ్వలేదని, మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి వైయస్సార్ కాంగ్రెస్ అధికారం చేపట్టే వరకు ప్రతి వైసీపీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. జూన్ 12వ తేదీన ప్రత్తిపాడులో చేపట్టనున్న ర్యాలీని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్, రామిశెట్టి బుల్లి రామకృష్ణ, నరాల శ్రీను, కాకి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యులు గొల్లు చిన్న దివాణం, బెహరా రాజేశ్వరి, దొరబాబు, నాయకులు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, అడపా సోమేష్, సకురు గుర్రాజు, బీశెట్టి అప్పలరాజు, గౌతు స్వామి, బదిరెడ్డి వెంకటరమణ, సఖిరెడ్డి బుజ్జి, ఓలేటి చంటిబాబు, గొంతిరెడ్డి సతీష్, వాగు బలరాం, బులిపే దేవి, అల్లం ఆదినారాయణ, రాచర్ల రమేష్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదృశ్యమైన చిన్నారి ఆచూకీ తెలిపిన వారికి రూ.1,00,000/- నగదు బహుమతి



**కాకినాడ బ్యూరో (తుని) పెన్ పవర్, జూన్, 8:**కాకినాడ జిల్లా తుని మండలం దొండవాక పంచాయతీ పరిధిలోని సి.హెచ్. అగ్రహారం గ్రామానికి చెందిన సుంకర జ్ఞానేశ్వరి, వయస్సు సుమారు 2 సంవత్సరాలు, ది. 06-06-2026 న ఉదయం 11:00 గంటల సమయంలో ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉండగా అదృశ్యమైంది.
ఈ విషయమై బాలిక తండ్రి సుంకర గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుని రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.132/2026 గా "బాలిక అదృశ్యం" కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.
బాలిక అదృశ్యమై రెండు రోజులు గడుస్తున్నప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది సంయుక్తంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. డ్రోన్ కెమెరాల సహాయంతో అటవీ ప్రాంతాలు, పామాయిల్ తోటలు, కొండ ప్రాంతాలు మరియు పరిసర ప్రాంతాలలో విస్తృతంగా శోధనలు నిర్వహిస్తున్నారు.
బాలికను ఎవరైనా అపహరించారా? లేదా సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయిందా? అనే అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
సదరు బాలిక ఆచూకీ తెలిసిన వారు లేదా ఏదైనా సమాచారం ఉన్నవారు వెంటనే క్రింది నంబర్లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఒక ప్రకటనలో తెలిపారు
సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
-ఎస్ తుని రూరల్ పోలీస్ స్టేషన్ 9440796573
- సీఐ: 9440796531
-ఎస్ డి పిఓ పెద్దాపురం : 9440796508 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం వేయవలసిందిగా కోరారు. బాలిక ఆచూకీ తెలిపిన వారికి రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) నగదు బహుమతి అందజేయబడుతుంది. తెలియజేశారు.

## అన్నవరం రత్నగిరిపై అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**అన్నవరం పెన్ పవర్ జూన్ 8:**ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం, అన్నవరం ఆధ్వర్యంలో రత్నగిరిపై అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించారు.
రత్నగిరి కొండపై వెలసిన శ్రీరామాలయం ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక యోగా శిబిరానికి కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఉదయం సరిగ్గా 6:00 గంటలకు జిల్లా కలెక్టర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) నల్లం సూర్య చక్రధరరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ యోగా ఉత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ముఖ్య విశేషాలు:
సామూహిక యోగా సాధన: అనుభవజ్ఞులైన యోగా శిక్షకుల పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం మరియు ధ్యాన ప్రక్రియలను భక్తులు, సిబ్బంది కలిసి సాధన చేశారు.
ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో యోగా యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఉల్లాసం కోసం యోగాను నిత్యకృత్యంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.
మెరుగైన ఏర్పాట్లు: రత్నగిరి క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు, యోగా సాధకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ప్రత్యేక వసతులను కల్పించినట్లు దేవస్థాన ఈఓ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈఓలు, సూపరింటెండెంట్లు, అర్చకులు, భద్రతా సిబ్బందితో పాటు స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.



**కిర్లంపూడి/పెన్ పవర్, జూన్ 8:**తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యత్వానికి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సానా సతీష్ బాబును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అమరావతిలోని అసెంబ్లీ భవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారాణికి సానా సతీష్ బాబు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి విజయవాడకు వెళ్లిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,సానా సతీష్ బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆకాంక్షించారు. సానా సతీష్ బాబు విజయం సాధించి రాష్ట్రానికి మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం టౌన్ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,బద్ది రామారావు,అమరాది వెంకటరావు,తమరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# జనసైన మండలస్థాయి సమావేశం



- **స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి**
- **కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ బండారు శ్రీనివాస్**

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 08;**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైని కులు సిద్ధం కావాలని కొత్త పేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు శ్రీకృష్ణదేవరాయలు కాపు కల్యాణమండపంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన జనసేన మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో తమ సత్తా చాటేందుకు సిద్ధం కావాలన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి తమ పార్టీ సైనికులు గెలుపునకు కృషి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో సంఘటితంగా కూటమి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి అందరూ సమష్టిగా పనిచేయాలని,మండలంలోని 18 గ్రామాల్లో జనసేన పటిష్టతకు కృషి చేయాలన్నారు. జనసైనికులు, వీరమహిళలు, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ సమావేశం



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 8 :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై జగ్గంపేటలో సోమవారం వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను చెప్పే విధంగా ఇండోర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు. సభ ప్రాంగణంలో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో యువత, విద్యార్థులు, మహిళా, రైతులు పడుతున్న సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుభంద కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

